# అనుభవం

అది మధురానగర్.

సమయం ఉదయం ఏడుగంటలు.

కారులో నుంచి కిందికి దిగింది లేఖ.

"సారీ ఫర్ ది లేట్" నవ్వింది.

"నో ప్రాబ్లమ్" డైరెక్టర్ మొహంలో నవ్వు.

అక్కడున్న అందరూ ఆమెవైపు ఒక్క క్షణం రెప్పవేయకుండా చూశారు.

లేఖ ప్రతి కదలిక యూనిట్ సభ్యుల గుండెల్లో చెప్పలేనంత గుబులు రేపుతుంది.

ఆమె ఎర్రని తడి పెదాలు, మత్తెక్కించిన ట్లుండే ఆ కళ్ళు, సరస శృంగారాన్ని సవాలు చేస్తున్నట్లున్న ఆ ఎదపై ఎత్తులు, ఓహ్... మగపుట్టుక పుట్టిన ప్రతి మగవాడికీ, పరిసరాల్ని, ప్రపంచాన్ని కూడా మర్చిపోయి ఒక్కసారి ఆమె శరీరాన్ని తనివితీరా అనుభవించాలని అనిపించకమానదు.

షూటింగ్ మొదలై మధ్యలో ఒక గంట విరామం తప్ప మరెక్కడా బ్రేక్ లేకుండా సాయంత్రం ఆరుగంటల వరకు జరిగి పేకప్ అయింది.

లేఖ తన కాంటెస్సాలో తను స్వయంగా కష్టపడి కట్టించుకున్న బంజారాహిల్స్‌లో ఉన్న తన బంగ్లా వైపు బయలుదేరింది.

లేఖ ఆలోచిస్తూనే తన గదిలో ఉన్న సోఫామీద కూర్చుండిపోయింది.

తన జీవితం ఎంత విచిత్రంగా మారిపోయింది. తనిప్పుడు మోడల్ వేస్తుంది. అసలు తను ఈ మోడల్‌లోకి ఎలా ప్రవేశించింది?

సోఫాకి తల ఆనించి, జుట్టులోకి వేళ్ళుపోనిచ్చింది. లీలగా ఆమె కళ్ళల్లో ఏదో మెదిలింది. మరుక్షణమే తనను తాను మర్చిపోయింది.

"యస్... వాడే... వాడే... ఆ బాస్టర్డ్" పెద్దగా అరుస్తూ ఎదురుగా టేబుల్ మీదున్న గాజు గ్లాసుని విసిరికొట్టింది. భళ్ళున పగిలింది."

తను ప్రాణప్రదంగా ప్రేమించిన తన బుద్ధాని ఆ రాస్కెల్... ఆ నీచుడు తన నుండి దూరం చేశాడు. కాదు శాశ్వతంగా ఈ ప్రపంచాన్నుంచి వేరు చేశాడు. నా మీద కసి, కక్ష సాధించాలనే అలా చేశాడు.

బుద్ధు నిజంగా నన్ను ఎంత ఆరాధించాడు!

నాకంటే వయసులో చిన్నవాడైనా ఎంతగా నన్ను ప్రేమించాడు.

నన్ను చేరుకోవాలని, తనదానిగా చేసుకోవాలని ఎంత ఆరాటపడ్డాడు! నా కోసం ఎన్నో కష్టాలు అవమానాలు అనుభవించి చివరికి శాశ్వతంగా వెళ్ళిపోయాడు.

లేఖ ఆలోచిస్తూనే తన బుద్ధుతో గడిపిన అనుభవాలలోకి వెళ్ళిపోయింది.

★ ★ ★

మధురూపం తెలియదామెకు. కాని అతను వేసిన చిత్రలేఖనా నైపుణ్యానికి ముగ్ధురాలై మధుని మూగగా ఆరాధిస్తుంది. బహుశా తనకు తెలియకుండానే అతన్ని ప్రేమిస్తుందేమో! ఇప్పటికే అతని చిత్రలేఖనాన్ని చాలావరకు కొని ఇంట్లో పెట్టుకుంది.

ఎలాగైనా మధుని కలవాలనే కోరిక బలంగా నాటుకుపోయింది లేఖకు. అందుకే అతని అడ్రసు కోసం ప్రయత్నించి పట్టుకుంది.

ఒకరోజు అతని దగ్గిరకు బయలుదేరింది. కాని అతను పోజుకొడతాడేమోనని భయం. అయినా సరే అతన్ని చూడాలనుకుంది. అసలు ముందు మనసు ఆగడం లేదు. అతన్ని చూసి తీరాలి.

కళాసాగర్ సెంటర్లో ఆటో దిగి ప్రక్కనేవున్న కిళ్ళీ షాపు వాడ్ని అడిగింది మధు అడ్రస్ని. వాడు చెప్పి... ఎటు వెళ్ళాలో చేత్తో మరీ చెప్పి చూపించాడు. "థాంక్స్" చెప్పి బయలుదేరింది.

భళ్ళున తెరుచుకుంది తలుపు. ఎదురుగా ఓ ఇరవై సంవత్సరాలు కుర్రాడు. "ఎవరు ప్రశ్నార్థకంగా చూశాడు.

శివనాగు

లేఖ అతని వైపు చూసింది.

"మధు గారూ..."

"నేనే! రండి" ఆహ్వానించాడు.

ఆశ్చర్యపోయింది లేఖ. ఎంత చిన్న వయసు! అతన్నే చూస్తూ లోపలకు వచ్చింది.

గొప్ప వర్చస్సు. అందాన్ని, హుందాతనాన్ని నింపుకున్న గుండ్రని ముఖం. విశాలమైన పాలభాగం. అలౌకిక సౌందర్యాన్ని అన్వేషిస్తూ కలలు కంటున్నట్లుండే కళ్ళు. అపర మయుడుగా కన్పించే మధు సాదరంగా ఆమెను కూర్చోబెట్టి వినయంగా నిల్చున్నాడు.

అదోరకమైన తెలియని భయం, సిగ్గు అతని మొహంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఈ కుర్రాడినా తను ఇంతకాలం ఆరాధించి ప్రేమించింది! నమ్మలేకపోతుంది లేఖ.

"నేను మీ అభిమానిని" మధువైపు చూస్తూ అంది లేఖ.

కొద్దిగా సిగ్గుపడ్డాడు ఆమె వైపు చూడటానికి. తర్వాత మెల్లిగా ఆమెను పరిశీలనగా చూశాడు.

ఆమె అపూర్వ సౌందర్యానికి తన్మయుడై పోయాడు. జాబిలి జ్యోత్స్నలు విరజిమ్మే ఆమె ప్రసన్నమైన దృక్కులకు ఆ కళాపాసకుడు పరవశం చెందాడు. విగతచేతనుడై ఆమె అతిరూప లావణ్యాన్ని అలాగే చూస్తుండిపోయాడు.

"మీరు చిత్రలేఖనాన్ని చాలా అందంగా తీర్చిదిద్దుతున్నారు" మళ్ళీ అంది లేఖ.

"థాంక్స్... నాకంటే మీరు వయసులో చాలా పెద్దవారు. నన్ను "మీరు" అనే కంటే "నువ్వు" అని సంభోధిస్తే నేను చాలా సంతోషిస్తాను అన్నాడు సిగ్గుతో.

నవ్వింది లేఖ. ఆమె అందమైన పలువరుసను చూసి మరోసారి ముగ్ధుడయ్యాడు మధు.

"అలాగే! కాని నువ్వు మా ఇంటికోసారి రావాలి."

"తప్పకుండా" ఆమె కళ్ళల్లోకి చూడటానికి మళ్ళీ సిగ్గుపడ్డాడు.

"కాని వచ్చేటప్పుడు నీకు ఇష్టమైన ఆర్టు తీసుకురావాలి" అని అడ్రసు ఇచ్చి పైకిలేచింది లేఖ.

"ఏమండీ" పిలిచాడు. ఆమె వెళుతుంటే ఆపాలనిపించింది. ఎందుకో...

"ఏమిటి" కళ్ళతోనే అడిగింది.

"మీరు... మీరు..." ఏదో చెప్పాలని వుంది. కాని ఏం చెప్పాలో తెలియడం లేదు.

అతని పరిస్థితికి నవ్వొచ్చింది లేఖకి. 'ఏమిటి' ఏదో చెప్పాలని చెప్పలేకపోతున్నావు అంది. అతనికి

దగ్గిరగా వచ్చి.

"మీరు నాకిష్టమైన ఆర్టు తీసుకురమ్మన్నారా...?"

"అవును"

అర్థంకాక అయోమయంగా చూశాడు మధు.

"అర్థం కాలేదా?"

"ఊహూ" చిన్నపిల్లాడిలా తలూపాడు.

మరొకసారి నవ్వింది. "అంటే ఒట్టి మొద్దావతారం గల బుద్ధువన్నమాట" అంటూ అతని చెంపమీద సున్నితంగా కొట్టింది.

మెలికలు తిరిగిపోయాడు మధు.

"మీకిష్టమైన ఆర్టు నాకు నచ్చితే, నీకు మంచి బహుమతిస్తాను సరేనా..." అంటూ అతని వైపు చూసి బైటకు వెళ్ళిపోయింది లేఖ.

ఆ రోజు నుంచి లేఖను ప్రతిక్షణం, ప్రతి

## ఈ వారం శృంగార కథ

నిముషం, ప్రతిరోజూ తల్చుకుంటూనే ఉన్నాడు. ఇప్పుడు మధు కళ్ళకు. ఇప్పుడు మధు కళ్ళకు లేఖ తప్ప మరెవ్వరూ కనిపించడం లేదు. ఆమెను మరొక్కసారి చూడాలి. తనివితీరా మాట్లాడాలి. ఆమె సున్నితమైన ఆ పాదాల క్రింద తన అరిచేయి ఉంచి, ఆమె పాదాలు కందిపోకుండా చూడాలి.

★ ★ ★

లేఖకి ఇప్పుడు ఇరవై ఎనిమిది సంవత్సరాలు. పెళ్ళయి కూడా పది సంవత్సరాలైపోయింది. భర్త చలపతిరావు బ్యాంక్‌లో పనిచేస్తున్నాడు. పది సంవత్సరాలుగా భర్త శాడిజానికి బానిసగా బ్రతుకుతుంది లేఖ.

లేఖ పడుకొని మధు గురించి ఆలోచిస్తోంది.

వయసులో చిన్నవాడైనా ఎంత గొప్పగా చిత్రపటాల్లో బొమ్మల్ని సృష్టిస్తున్నాడు. నిజంగా అతనికి వచ్చే భార్య ఎంత అదృష్టవంతురాలు అవుతుందో? అలా ఆలోచించిన లేఖలో ఎందుకో అసూయ అనిపించింది. వేరొక ఆడపిల్ల అతని భార్యగా ఉండటానికి వీల్లేదా? అదేంటి నా మనసు అలా ఆలోచిస్తుంది. కొంపదీసి తనకంటే వయసులో చిన్నవాడైన అతన్ని ప్రేమిస్తుందా? నిజమే! అతని గురించి ఎందుకో ఎక్కువగా ఆలోచిస్తుంది. అతనంటే తన అంతరాంతరాల్లో ప్రేమ ఉందా?

"ఏయ్ ... ఇటు తిరుగు" కరుకుగా వినిపించింది కంఠం. అది ప్రక్కగా పడుకున్న చలపతిరావుది.

"ఏయ్... నీకే చెప్పేది..."

వినపడనట్టుగా నిద్రనటించింది లేఖ.



అతని వేతుల్ని ఆమె గుండె ఎత్తులపై వేశాడు.

ఆమెకు జెర్రులు ప్రాకినట్టుంది. నాకు ఒంట్లో బావుండలేదు'' అంది పైకి లేవబోయి.

అమాంతం ఆమెను ఒడిసిపట్టుకొని తనవైపుకు లాక్కున్నాడు.

"నాకిష్టం లేదు'' అంటూ ఏదో మాట్లాడబోయింది. కాని ఆ అవకాశం ఇవ్వలేదతను. మరో మాట మాట్లాడొద్దన్నట్లుగా మూసేశాడు నోటిని. అతని వేతులు ఎక్కడెక్కడో తడబడుతున్నాయి. అతని ఉచ్ఛ్వాస, నిశ్వాసలు ఆమెకు వెగటు కల్పిస్తున్నాయి. మెడ ఒంపు నుంచి గుండెల మీదకి జారుతున్న అతని వేతులను తన వేతులతో బలవంతాన ప్రక్కకు తీసి వేసింది.

ఒక్క క్షణం ఆమెను కోపంగా చూసి బలవంతంగా ఆమె మీదకు వచ్చాడు. అతనిలో ఆవేశం... కానీ ఆమెలో ఏదో కలవరం, ఆమె మెత్తటి నడుము మట్టేసిన అతని చెయి, గుండ్రటి నాభిని స్పర్శిస్తూ మరెక్కడికో జారిపోతుంది. అప్రయత్నంగా వారించిందామె... అప్పటికే సమాయత్తమైన అతని శరీరం ఆ సున్నితమైన వారింపును గుర్తించలేదు.

ఈ పరిష్వంగంతోనే ప్రపంచమంతా పరికించేస్తానన్నంత ఆవేశంగా అత్తుకుపోతున్నాడమెను. లేఖకి... ఇది... ఏదోలా... కొత్తగా... వెగటుగా ఉంది. ఈ కౌగిలిలో లాలన లేదు. ప్రజ్వలిస్తున్న రాక్షస కాంక్ష ఉంది, కోరికుంది. ఇది రెండు హృదయాల సంగమంలా లేదు. రెండు శరీరాలు వేడిని చల్లార్చుకునేందుకు పోర్లినట్టుగా ఉంది.

ఆ కలయికకి ఆమె శరీరం ఏమాత్రం సంసిద్ధంగా లేదు. చలపతిరావు అప్పటికే పూర్తిగా ఆక్రమించుకున్నాడామెను. అతని ఉద్రేకం... ఆమెను వాలా బాధ కలిగిస్తోంది. ఇక అతని వారించదల్చుకోలేదు లేఖ. నెమ్మదిగా కళ్ళు మూసుకుంది.

కొద్ది క్షణాల తర్వాత అలసటగా ప్రక్కకు జారిపోయాడు చలపతిరావు. లేచి బట్టలు సరివేసుకుంటూ అన్నాడు.

"నేను రేపు నిర్మల దగ్గిరకు వెళుతున్నాను'' అని.

లేఖ నుంచి ఏమి సమాధానం రాలేదు. మౌనంగా పడుకుండిపోయింది. ఎలాగైనా ఈ రతి రాక్షసుడి నుంచి దూరం కావాలని మనసులో అనుకొని మెల్లిగా నిద్రలోకి జారుకుంది.

★ ★ ★

ఇంట్లో ఒంటరిగా కూర్చున్న లేఖ మధుగీసిన చిత్రపటాల్ని తదేకంగా చూస్తుంది. పల్లెటూరి ఎంకి బొమ్మని ఎంత అద్భుతగా మలివాడు? మనిషి ఎంత నిదానం అనిపించినా, మనసులో ఎంత సౌందర్యం దాగివుంది?

మధు గురించి ఆలోచించే కొద్దీ ఆమెలో ఏదో తెలియని పులకింత ఏర్పడుతుంది. జీవితంలో ఇంకా ఏమి చవిచూడని ఒట్టి అమాయకపు బుద్ధు అతను.

అంతలో కాలింగ్ బెల్ మోగింది. గబగబా వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా మధు. తనను చూసిన ఆ క్షణంలో అతని కళ్ళు ఎందుకో మెరిసినట్టనిపించాయి లేఖకి. అంటే తను ఇతని గురించి ఆలోచించినట్లుగానే మధు కూడ తన గురించి ఆలోచిస్తున్నాడా?

అలాగే తనవైపు చూస్తుండిపోయిన లేఖకి ఏం చెప్పాలో అర్థంకాక కొద్దిగా తడబడుతూ తన చేతిలోవున్న చిత్రపటాన్ని ఆమెకు అందించాడు.

ఆ చిత్రపటంలో వున్న తన రూపాన్ని చూసేసరికి లేఖ కళ్ళు ఆనందంతో చెమర్చాయి. ఒకసారి సర్వాన్ని మర్చిపోయింది. ఆమెలో కొటికాంతుల వెలుగు కన్పించింది.

తనకంటే వయసులో చిన్నవాడైన ఈ కుర్రాడి మనసులో తను ప్రేమించబడుతుంది. అంటే తను ప్రేమకు అర్హురాలేనన్నమాట. తను ముద్దుగా అనుకున్న బుద్ధూ అనే పేరునే చిత్రపటంలో నా రూపంతో పాటు ప్రజెంటు వేశాడు.

ఇప్పుడు అతని కళ్ళలోకి సూటిగా చూడలేకపోతుంది. ఏదో తెలియని తడబాటు, సిగ్గు, ఆమెలో చోటుచేసుకున్నాయి. ఏంచేయాలో అర్థం కావడం లేదు. పెదాలు దాటి మాటలు రావడం కష్టంగా ఉంది.

"నేను వెళ్ళొస్తానండి'' అయిష్టంగానే అని వెనక్కు తిరిగాడు మధు. అంతే అమాంతం అతని చేతిని పట్టుకొని ఆపింది లేఖ.

"లో... లోపలికి... రావా?'' పెదాలు తడబడ్డాయి.

చిన్నపిల్లాడిలా తలూపి లోపలకొచ్చి కూర్చున్నాడు.

లేఖ కూడా అతని ప్రక్కనే సోఫాలో కూర్చుంది. ఇప్పుడు కాస్త మనసుని కంట్రోల్ వేసుకుంది లేఖ.

"ఏదో బహుమతి ఇస్తానన్నారుగా?'' అదేంటో తెలుసుకోవాలన్న ఆరాటం అతనిలో.

"నిజంగా కావాలా? అతని కళ్ళల్లోకి చూస్తూ అడిగింది. ఆ చూపుకి సిగ్గుపడ్డాడు మధు.

"నేనంటే నీకు ఇష్టమా.''

ఆ మాట అతనికి తియ్యని గానంలా అనిపించింది. కాని ఏంచెప్పాలో అర్థం కాక "ఏమో తెలియదు కాని మిమ్మల్ని మరీ మరీ చూడాలనిపించి ఇక వుండలేక వచ్చేశాను.''

ఆ మాటకు ఆమె ప్రపంచాన్నే జయించినంత అనుభూతి పొందింది. క్షణంలోనే ఆమె కళ్ళు ప్రేమను వర్షించాయి. అమాంతంగా అతని మొహాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. నును పైన అతని చెంపలమీద సుతిమెత్తని తన పెదాలను తాకించి "ప్చ్'' అంటూ ముద్దు పెట్టింది. అలాంటి అనుభవాన్ని చవిచూడని మధు ఏదో తియ్యని అనుభవానికి లోనై మత్తుగా కళ్ళుమూసుకున్నాడు.

★ ★ ★

రోజులు గడుస్తున్నాయి. ఇద్దరి ప్రేమ తారాస్థాయికి చేరుకుంది. ఒకర్ని విడిచి ఒకరు వుండలేని స్థితికి వచ్చారు. ఒకరోజు హఠాత్తుగా నాలుగు రోజులు ఊరు వెళ్లాల్సి వచ్చింది మధుకి. దానికే తల్లడిల్లిపోయింది లేఖ.

ఓ నాలుగు రోజుల్లో వచ్చేస్తాను. అని చెప్పి వెళ్ళిపోయాడు. మధు వెళ్ళిపోయినప్పటి నుంచి ఏమి తోచలేదు లేఖకి. మాటిమాటికీ చిత్రపటంలో తన బొమ్మను చూసుకుంటుంది. చలపతిరావు వైజాగ్‌లో వున్న నిర్మల దగ్గిరకు వెళ్ళి చాలా రోజులైంది. నెలల పర్యంతం బ్యాంక్‌లో సెలవు



## అక్షయ్ ప్రియురాలు

అక్షయ్‌కుమార్ బాంకాక్ వెళ్ళి అక్కడ బ్లాక్ బెల్ట్‌తో పాటు ఒక ప్రియురాలిని కూడా సంపాదించుకు వచ్చాడు. ఇటీవల ఆ ప్రియురాలు ఇండియాకు వచ్చింది. ఇద్దరు ప్రేమికులు కలిసి హాలిడే ఇన్‌లో డాన్స్ వేయసాగారు. అపుడు ఒక హీరో వచ్చి అక్షయ్ ప్రియురాలిని తనతో డాన్స్ వేయమని బలవంతం వేయసాగాడట. అక్షయ్‌కుమార్ తన కరాటే నైపుణ్యాన్ని చూపించబోయేసరికి ఆ హీరో పారిపోయాడటం.

పెట్టి అలా వెళ్ళడం అతనికి మామూలే. ఒక్కొక్కసారి ఆరునెలల వరకూ కూడా రాడు. అతనికి సొంత భార్య ఎవరూ లేనట్టుగానే ప్రవర్తిస్తాడు. ఏదో వేశ్యల దగ్గిరకు వెళ్ళినట్టుగా అవసరమైనప్పుడు వచ్చిపోతుంటాడు.

ఇప్పుడు లేఖకి మధు పరిచయం అయిన తర్వాత చాలా మనశ్శాంతి అనిపిస్తుంది. ఒక విధంగా మధుకోసమే బ్రతుకుతున్నట్టనిపించింది. పెళ్ళయిన తరువాత ఈ పదిసంవత్సరాలలో ఏదైనా సుఖం అనుభవించిందంటే అది మధు దగ్గిరే అని చెప్పాలి. మధు అంటే తనకు ప్రాణం కంటే ఎక్కువైపోయాడు.

ఫోన్ రింగయింది. అందుకొని "హల్లో" అంది.

"నేనొచ్చేశాను" మధు కంఠం.

లేఖ ముఖంలో వెలుగు... అంతవరకూ నిరాశ ముసురుకున్న కళ్ళల్లో మెరుపు. కానీ ఫోన్‌లో బైటపడలేదు. మౌనంగా ఉంది.

హలో...హలో... లేఖా! జవాబు రాకపోవడంతో మళ్ళీ అడిగాడు.

పొడిగా "ఊ" అంది. అంతకన్నా మాట్లాడనన్నట్లుగా...

ఏమిటి ఒంట్లో బావుండలేదా? లాలనగా వినిపించింది... అతని కంఠం... అతని లాలనకి కరిగిపోయింది. "ఒంట్లో బాగానే" ఉంది. నీ పద్ధతే బాగాలేదు... ఎప్పుడనగా వస్తానని చెప్పావు."

ఓహ్... కోపమా?... సారీ!

ఊళ్ళోకొచ్చేసి ఇంకా పోనేమిటి? ఇంటికొచ్చెయ్యొచ్చుగా.

"అందుకే బస్సుకోసం వెయిట్ చేస్తున్నాను."

"అవసరం లేదు ఆటోలో వచ్చెయ్" ఫోన్ పెట్టేసింది.

సన్నగా కూనిరాగాలు తీస్తూ ఉషాఉతుప్ క్యాసెట్ ఆన్ చేసింది. నైటీ తీసేసింది. పచ్చటి ఆమె దేహకాంతికి చిన్నబోయింది. బాత్‌రూమ్ మొజాయిక్ ఫ్లోరింగ్. చిందరవందరగా వున్న జుట్టుని కలిపి వెనక్కు ముట్టేసి రబ్బర్ బాండ్ పెట్టుకుంది. ఓ అయిదు నిముషాలు వెయిట్ చేసి షవరు తిప్పింది. అంతట అందాల్ని ఆక్రమించుకుంటానికా అన్నట్లు దూకాయి. పొగలు గక్కుకుంటూ నీళ్ళు... గోరు వెచ్చని నీళ్ళు క్రమంగా ఆమె శరీరాన్నంతా తడిపేశాయి. పచ్చటి ఆమె శరీరం వెచ్చటి నీటి తాకిడికి కందిపోయినట్లయింది.

స్నానం ముగించి గులాబిరంగు నైటీ కట్టు



## వెంట్రుకలు లేని విలన్

దేవానంద్ చిత్రం 'గ్యాంగ్‌స్టార్'లో విలన్‌గా నటిస్తున్న విజయ్ సూదకి పుట్టినప్పటి నుంచే తలపైన వెంట్రుకలు మొలవలేదట. ఇంకా గడ్డం మీసాలు కూడా రాలేదట. అతని విచిత్ర స్థితికి అందరు ఆశ్చర్యపోతున్నారు. అతని ప్రాముఖ్యతని 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో రికార్డు వేయిస్తానని అంటున్నాడతను.

గడ్డాలు, మీసాలు లేనివాడు విలన్‌గా రాణిస్తాడా అని కొందరు విస్తుబోతున్నారు.

కుంది. పాత బెడ్‌షీట్ తీసేసి, కొత్త బెడ్‌షీట్ పరిచిందామె... జాస్మిన్ స్ప్రే చల్లుకుంది. టమాట జ్యూస్, యాపిల్ ముక్కలు రడీ చేసింది. అవంటే మధుకి చాలా ఇష్టం. అతన్ని తల్చుకోగానే ఆమె స్థనాలు నిక్కబొడుచుకున్నాయి.

"వారం రోజుల విరహం... ఎలా తట్టుకుంటావో ఏంటో" అతని చెవిలో గుసగుస.

"అసలు నువ్వు తట్టుకుంటావో లేదోనని నాకు అనుమానం" బుద్ధు గొంతులో అల్లరి.

"ఛాలెంజ్" ఆమె కళ్ళల్లో చిలిపితనం.

"ఛాలెంజ్" అతని ఉత్సాహం.

అంతే! తలుపులు మూసుకుపోయాయి. ఇద్దరి శరీరాలు బెడ్‌మీదకు చేరుకున్నాయి. "నీ దేహాన్ని పరిచి నిన్ను అణువణువునా నాలో నింపుకోవాలనీ ప్రొవోకేటివ్‌గా అదుముకోవాలని" అతను ఆవేశంతో ఏవో అనేస్తున్నాడు.

"అబ్బ! ఆశ... రెండు బుగ్గల్ని తన రెండు చేతులతో పట్టుకొని సాగదీసింది. అతని సాగిన నోటిని మృదువుగా ముద్దుపెట్టుకుంది. అతనిలో ఉద్రేకం అధికమయ్యింది. ఆమె నాలుకని తన పెదవుల మధ్య ఇరికించి చప్పరించాడు.

"ఊహూ" మత్తుగా మూలిగింది లేఖ.

"బావుందా" మెల్లిగా గొణిగాడు.

"హాయిగా ఉంది" అంటూ అతన్ని మరింత అల్లుకుపోయింది.

ఆమె ఒంటి మీదున్న నైటీని తొలగించాడు మధు. ఇద్దరి శరీరాలు ఆవేశంతో అల్లుకుపోయాయి.

ఓ అయిదు నిముషాల తర్వాత బెల్ మ్రోగింది లేఖ నైటీని సరిగా సర్దుకొని వెళ్ళి తలుపు తీసింది. అంతే షాక్. ఎదురుగా చలపతిరావు. ఆమెలో ఏదో భయాన్ని కనిపెట్టాడు. వరండాలో కూర్చున్న మధుని ప్రశ్నార్థకంగా చూశాడు. భయపడుతూనే పరిచయం చేసింది లేఖ. చలపతిరావు ప్రశాంతంగా నవ్వాడు. ఆ నవ్వులో భయంకర వాతావరణం కనిపిస్తుంది లేఖకి.

"నేను ఆర్టిస్టునండి" చెప్పాడు మధు మెల్లిగానే.

మరోసారి నవ్వాడు... ఆ నవ్వులో ఈసారి క్రూరత్వం స్పష్టంగా కనిపించింది. మధు మెల్లిగా లేచి బయటకు వెళ్ళిపోయాడు.

తెల్లారే రౌడీల్ని పురమాయించాడు మధు మీదకి. ఆ విషయం తెలిసిన లేఖ గుండెలవిసిపోయేట్టు ఏడ్చింది.

ఒకరోజు రాత్రి చలపతిరావు తన సహజమైన శాడిజంతో లేఖ మీదకి యాసిడ్ చల్లబోయాడు. తప్పించుకు పారిపోయింది. తల్లిదండ్రులను తీసుకొని బొంబేలో మోడలింగ్ ఆఫీసులో పనిచేస్తున్న తన ఫ్రెండ్ "ఇందిరావాణి"ని కలిసింది. ఆమె సహాయంతో మోడల్‌గా ప్రవేశించింది.

★ ★ ★

గతం నుంచి తేరుకుంది. తన గదిలో ఉన్న మధు ఫోటోని తీసుకొని కారులో బైటికి బయలుదేరి వెళ్ళింది. ఓ షాపు ముందు కారాపింది. ఆ షాపులో బుద్ధు గీసిన కొత్తరకం చిత్రపటాన్ని చూసి ఆశ్చర్యపోయింది. బుద్ధూ బ్రతికే ఉన్నాడా? ఎక్కడ... ఎక్కడున్నాడు. గబగబా వెళ్ళి షాపువాడ్ని అడిగింది. ఆ షాపువాడు లేఖని మోడల్‌గా గుర్తుపట్టి పరమానందంతో బుద్ధువున్న అడ్రసు చెప్పాడు. ఆమె ఆగమేఘాల్లో బుద్ధూ ఉంటున్న ఇల్లు చేరుకుంది.

ఒక చిన్న డాబా ఇల్లు. బైట తన ప్రతిబింబంతో గీసిన అతి పెద్ద చిత్రపటం. లేఖ వెళ్ళి తలుపు కొట్టింది. తలుపు తెరుచుకోవడంతోనే తనను తాను నమ్మలేకపోయింది. ఎదురుగా ఉన్న బుద్ధూ కళ్ళల్లో ఆశ్చర్యం. అమాంతంగా ఒకరినొకరు అల్లుకుపోయారు. ఇద్దరికీ చెప్పలేనంత ఆనందం. అతని మొహం మీద ముద్దులతో ముంచెత్తింది లేఖ.

●